ప్రజాశక్తి
గురువారం 20 నవంబర్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

హాస్టళ్ల మరమ్మతుల్లో నిధుల గోల్‌మాల్

తూతూమంత్రంగా పనులు, నాణ్యతకు తిలోదకాలు - విద్యార్థులకు మెరుగుపడని వసతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కనీస సదుపాయాలు కరవుతున్నాయి. ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి మరమ్మతులకు, వసతుల కల్పనకు అనుమతిస్తున్నా క్షేత్రస్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో అప్పటి కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లాలోని 24 హాస్టళ్లలో రూ.4,13,18,000తో మరమ్మతులకు అనుమతించారు. ఈ పనులన్నీ దాదాపు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. భారీగా నిధులు మంజూరు చేసినా కనీస వసతుల కల్పనపై అధికారులు తగిన పూర్తి స్థాయిలో పనులను పర్యవేక్షించడం లేదు. పలు హాస్టళ్లలో వర్షపు నీరు బయటకు వెళ్లక ప్రాంగణం అంతా మురుగు మయంగా మారుతున్నాయి. పలు హాస్టళ్లలో గృహాల్లో కిటికల తలుపు లేక, దోమల బెడద, చలిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సాంఘిక సంక్షేమ శాఖలోని ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల్లో నాణ్యత లేదని, కొన్నిచోట్ల పనులు తూతూమంత్రంగా చేసి బిల్లులు డ్రా చేసుకున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. రూ.4.13 కోట్లు ఖర్చుచేసినా ఇప్పటికీ కనీస వసతులు లేని వసతిగృహాలే దర్శనం ఇస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ, మురుగునీటి పారుదల, ప్రహరీల నిర్మాణం, దెబ్బతిన్న భవనాల మరమ్మతులు, కనీస సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు కలెక్టర్ బంగ్లాకు సమీపంలోని పరివర్తన భవన్ హాస్టల్‌లో రూ.51 లక్షలతో మరమ్మతులు చేసినట్టు చూపారు. రాజా గార్డెన్స్‌లోని బాలికల హాస్టల్-2కి రూ.25 లక్షలు, అదే ప్రాంతంలో ఒకటో వసతి గృహానికి రూ.3 లక్షలు ఖర్చుచేశారు. బృందావన్ గార్డెన్స్‌లోని బాలుర హాస్టల్‌కు రూ.18 లక్షలు, మంగళగిరి బాలుర హాస్టల్‌కు రూ.24 లక్షలు, మంగళగిరిలోని బాలికల హాస్టల్‌కు రూ.5 లక్షలు, దుగ్గిరాల బాలుర హాస్టల్‌కు రూ.10.50 లక్షలు, దుగ్గిరాలలో కళాశాల విద్యార్థుల హాస్టల్‌కు రూ.11 లక్షలు, బాలికల హాస్టల్‌కు రూ.7.18 లక్షలు, చేబ్రోలు బాలుర హాస్టల్‌కు రూ.15 లక్షలు, తాడికొండలోని హాస్టల్‌కు రూ.16 లక్షలు, తెనాలిలో బాలుర హాస్టల్-1కు రూ.16 లక్షలు, బాలికల హాస్టల్-1కు రూ.17 లక్షలు, బాలికల హాస్టల్-2కు రూ.13.50 లక్షలు, కాకుమాను బాలుర హాస్టల్‌కు రూ.23 లక్షలు, కొలకలూరులో బాలుర హాస్టల్‌కు రూ.9 లక్షలు, మునిపల్లెలో బాలుర హాస్టల్‌కు రూ.24 లక్షలు, పెదనందిపాడులోని బాలుర హాస్టల్‌కు రూ.16 లక్షలు, కొప్పర్రు హాస్టల్‌కు రూ.2.50 లక్షలు, ప్రత్తిపాడు బాలుర హాస్టల్‌కు రూ.22 లక్షలు, పొన్నూరులో హాస్టల్‌కు రూ.22.50 లక్షలు, గుంటూరులో బాలుర హాస్టల్-2లో అదనపు సౌకర్యాలు, మరమ్మతుల కోసం రూ.26 లక్షలు ఖర్చు చేశారు. అయితే హాస్టళ్ల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన కనీస సౌకర్యాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది.

మంగళగిరిలోని ఎస్సీ హాస్టల్లో మరుగుదొడ్ల దుస్థితి

సత్తెనపల్లి మండలం గుడిపూడిలో చెక్కును అందిస్తున్న మంత్రి తదితరులు

పెట్టుబడి సాయం రెండో విడత జమ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్, గుంటూరు జిల్లాప్రతినిధి

అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రెండవ విడత రైతుల ఖాతాల్లో ప్రభుత్వం బుధవారం నిధులు జమ చేసింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని గుడిపూడిలో చెక్కులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేయగా గుంటూరు జిల్లా స్థాయి కార్యక్రమం తాడికొండ మండలం లామ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. గుడిపూడి సభలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయం కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. నల్లబర్లి పొగాకు సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు రూ.270 కోట్లతో పొగాకు కొనుగోలు చేశామని, పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు పల్నాడు జిల్లాలో 11 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలో ఏడు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 80 వేల మంది రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఎంపీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సత్తెనపల్లి ఎస్‌బిఐలోఎక్కువ మంది రైతులకు పంట రుణాలిచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 2లో



లాంలో చెక్కును అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

బాపట్ల పరీక్ష కేంద్రంలో పరిశీలకుల మార్పు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలలో బాపట్ల పరీక్షా కేంద్రంలోని పరిశీలకుడిని మార్పు చేశారు. బాపట్లలోని ఒక డిగ్రీ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులకు సంబంధించిన అదే కళాశాలకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడినే తొలుత పరిశీలకుడిగా నియమించారు. బుధవారం ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైన నేపథ్యంలో కొత్త పరిశీలకుడిని నియమించారు. బుధవారం డెల్టా ప్రాంతంలోని ఒక సెల్ఫ్ సెంటర్ పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతోందని సమాచారంతో మీడియా రంగ ప్రవేశం చేయడంతో కొంతసేపు గందరగోళం నెలకొన్నట్లు సమాచారం. మంగళవారం జరిగిన పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలలో ఫుడ్ అండ్ న్యూట్రిషన్ తో పాటు మరికొన్ని పేపర్లు కూడా చేతి రాతతోనే రూపొందించినట్లు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాన్ని విద్యార్థి సంఘాల వారు మంత్రి పేషీ దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.

పరిశీలకుని మార్చాం..

బాపట్ల సెంటర్లో పరిశీలకుడిని మార్పు చేసినట్లు పీజీ విభాగ కోఆర్డినేటర్ ఆచార్య ఎం సుబ్బారావు ప్రజాశక్తికి తెలిపారు. డెల్టా ప్రాంతంలోని ఒక పరీక్ష కేంద్రాన్ని సెల్ఫ్ సెంటర్ ఇవ్వడంపై నిర్ణయం తనది కాదని, సీఈ ఫైనల్ చేశారని చెప్పారు.

మంత్రి లోకేష్ హామీలను అమలు చేయాలి

- మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్ల పట్టాలు దక్కని పేదలు
- అర్హులకు స్థలాలివ్వకుంటే ప్రభుత్వ భూముల్లో ఇళ్లేయిస్తాం : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేష్ వెంటనే అమలు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములు, వివిధ రకాల భూముల్లో ఇళ్లేసుకొని నివాసం ఉటున్న పేదలకు ఇళ్ల పట్టాలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని ఎన్నికలప్పుడు లోకేష్ హామీ ఇచ్చారని గురు చేశారు. 20 వేల మంది ఇళ్ల స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి నిర్మించి ఇస్తానని చెప్పడమే కాకుండా శిలాఫలకం కూడా వేశారని అన్నారు. నియోజకవర్గంలో కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా ప్రభుత్వ భూముల్లో 40 వేల మంది పేదలు ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, 20 వేల మందికి పట్టాలు సాధించినా మరో 20 వేల మందికి ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఇప్పటివరకు 3000 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలిచ్చారని, మిగిలినవి ఎప్పుడు ఇస్తారు అనేది చెప్పడం లేదని అన్నారు. మంగళగిరి కొండ ప్రాంతంలో 2 వేల మంది పేదలు ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వలేదని తెలిపారు. ఆత్మకూరు, కాజా, తాడేపల్లి ప్రాంతాల్లో అనేక కాలనీల్లో ఇళ్లేసుకుని జీవిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. మంగళగిరి పట్టణంలో గల రాజీవ్ గహకల్ప ఇల్లు శిథిలావస్థలో ఉన్నాయని మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని ఎన్నికలకు ముందు లోకేష్ హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేకుంటే తామే ఇళ్లేయిస్తామని, పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ 2లో

మాట్లాడుతున్న పాశం రామారావు

నిముషానికి 30 మంది కౌలురైతుల ఆత్మహత్య

కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి హరిబాబు 4లో

ఎఇపై టిడిపి నాయకుల కేకలు

ప్రజాశక్తి - రాజుపాలెం : అధికారం మాది.. మేము చెప్పింది తప్పైనా, ఒప్పైనా చెయ్యాల్సిందే.. చెయ్యకపోతే ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తా... అంటూ అసిస్టెంట్ ఇంజినీర్ కె.నరసింహారావుపై రాజుపాలెం మండల టిడిపి నాయకులు దాడికి యత్నించడంతోపాటు పురుష పదజాలంతో దూషించారు. అనుపాలెం గ్రామంలో ఓ కాంట్రాక్ట్ పని బిల్లుల చెల్లింపు కోసం గ్రామ పంచాయతీ చేసిన తీర్మానం తేదీ మార్చాలని ఒత్తిడి తెచ్చినా ఎఇ అంగీకరించకపోవడంతో టిడిపి మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు సమక్షంలో చిన్నబోయిన రాఘవ రెచ్చిపోయారు. బుధవారం సాయంత్రం ఎంపిడిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎఇ ఛాంబర్‌లోకి అంచుల నరసింహారావు, చిన్నబోయిన రాఘవ కలిసి వెళ్లారు. అనుపాలెంలో రాఘవ చేసిన ఓ కాంట్రాక్ట్ పని నిమిత్తం బిల్లుల చెల్లింపు ఎప్పుడూ చేస్తారని నిలదీశారు. గ్రామ పంచాయతీ తీర్మానం సరిగా లేదని, అన్ని పత్రాలు సరిగా ఉంటేనే ప్రక్రియ పూర్తి చేస్తానని ఆయన చెప్పడంతో ఆయనపై పెద్దపెద్దగా అరుస్తూ బెదిరింపులకు దిగారు. అరుపులు విన్న స్థానికులు, విలేకర్లు అక్కడికి చేరుకోవడంతో నాయకులు వెళ్లిపోయారు.

ఫణికుమార్‌ను సత్కరిస్తున్న మలినేని పెరుమాళ్లు

మలినేని కాలేజీలో మేనేజ్‌మెంట్ డే

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ నిపుణులు పీటర్ ఎఫ్ డ్రక్కర్ జయంతి సందర్భంగా మేనేజ్‌మెంట్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతలక్ష్మి స్పిన్నింగ్‌మిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణికుమార్ సామినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థినులకు ప్రైవేటు, కార్పొరేట్ రంగాలలో ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయో వివరించారు. అలాగే ఒక వ్యాపారవేత్తగా ఎలా ఎదగాలో సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ పోటీ ప్రపంచంలో మేనేజ్‌మెంట్ విద్యార్థినులు వ్యక్తిగత నైపుణ్యాలు ఎలా పెంచుకోవాలో వివరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థినులు సాంకేతికపరమైన అంశాలు ఎలా మెరుగుపరుచుకోవాలి, నాయకత్వ లక్షణాలు ఎలా అలర్చుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీన్ ఆఫ్ అకడమిక్స్ జె.కిషోర్‌బాబు, ఎంబిఎ విభాగం అధిపతి పి.కళ్యాణ్‌చక్రవర్తి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్డితో అంటురోగాలకు దూరం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మరుగు దొడ్డి వాడటం వలన అంటూ రోగాలు ప్రబలకుండా ఉంటాయని ప్రత్తిపాడు ఇంచార్జ్ కార్యదర్శి షేక్ ఖాజా అన్నారు. బుధవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు పంచాయతీలోని సరోజినీ విద్యాలయం డైరెక్టర్ భూలక్ష్మి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహక ప్రోత్సాహకంగా రూ.15వేలు అందిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థు లచే ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్సు కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు డి. వెంకటేశ్వర్లు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ విజయవర్ధని, సచివాలయ సిబ్బంది ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కారంపూడి : మండలంలో అన్ని గ్రామాల అర్హులైన లబ్ధిదారులు ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు మీ గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని మం డల గృహ నిర్మాణ శాఖ ఏఈ మల్లెల బాబురావు తెలి పారు. 30.11.2025 తారీఖు లోపు ఆవాస్ 2024 సర్వేలో పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. లబ్దిదారులు కుటుంబ సభ్యుల ఆధార్ నకలు, జాబ్ కార్డ్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, కులధ్రువీకరణపత్రం, ఆదాయ ధ్రువీకరణపత్రం, రేషన్‌కార్డ్ జిరా క్స్, దరఖాస్తుకు జతపరచాలని తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక జిల్లా వైద్యశాలలో బుధవారం టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందికి క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.సుభాష్ రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నర్సింగ్ సూపరిండెండెంట్ రాజేశ్వరి, టీబి యూనిట్ సిబ్బంది పల్లికొండ రవికుమార్, మేకల లక్ష్మి ,వాకా దిలీప్, భార్గవి, పావని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ హామీలను అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ మంగళగిరి పట్టణాన్ని రాష్ట్రంలోనే గుర్తింపు కలిగిన నగరంగా చేస్తానని చెప్పారని, అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదని అన్నారు. కృష్ణా జలాలను పూర్తిస్థాయిలో తీసుకు రాలేదని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టలేదని, తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాజధానిలో మంగళగిరి పట్టణ ప్రజలకు సెంటు స్థలం ఇచ్చారని, హైకోర్టు దీన్ని కొట్టి వేయడం వల్ల ఆ పట్టాలు రద్దయ్యాయని, వాటి స్థానంలో పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని చంద్రబాబు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆ స్థలాలనూ ఇంకా ఇవ్వలేదని, టిట్కో గృహాలు నిర్మించి ఇస్తామని పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. టిడ్కో గృహాలు నిర్మాణం చేయాలంటే మళ్లీ పదేళ్లు పడుతుందన్నారు. ఇళ్ల స్థలం ఇస్తే పేదల ఇల్లేసుకుంటారని చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్ పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం రెండో విడత జమ

(మొదటి పేజీ తరువాయి)

హామీల్లో 90 శాతం అమలు చేశామన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో 2 లక్షల 40 వేల మందికి రెండు విడతల్లో రూ.320 కోట్లు జమైందని తెలిపారు. గోదావరి జిల్లా రైతుల కన్నా అనంతపురం జిల్లా రైతులు ఉద్యానవన పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందుతున్నారని, ఇక్కడ రైతులు కూడా కొత్త పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోమటిరెడ్డి శోభారాణి టిడిపి మండల అధ్యక్షులు అమరేశ్వరావు, గుడిపూడి సొసైటీ అధ్యక్షులు గద్దె అప్పారావు, నాయకులు దరువురి నాగేశ్వరావు, లగడపాటి గజానన పాల్గొన్నారు. లాంలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1,06,329 మంది రైతుల ఖాతాల్లో రూ.70 కోట్లు జమైందని, ఇందులో అన్నదాత సుఖీభవ కింద రూ. 53.16 కోట్లు, పిఎం కిసాన్ కింద రూ.16.84 కోట్లు జమ చేసినట్టు వివరించారు. రైతులు ఎరువు వినియోగం తగ్గించాలని, నీటి యాజమాన్యం సక్రమంగా చేసి మంచి దిగుబడులు సాధించాలని అన్నారు. ఆధునిక వ్యవసాయ పనిముట్లను రూ.5.69 కోట్లతో జిల్లాలో అందించామని, ఇందులో రూ.2 కోట్ల వరకు రాయితీ ఉందని చెప్పారు. మొంథా తుఫాన్లో జిల్లాలో 5 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా పెట్టుబడి నష్టం రూ.4.14 కోట్లుగా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. 1.53 లక్షల టన్నుల ఎరువులు ఖరీఫ్‌లో పంపిణీ చేశామని, రబీ సీజన్లో కూడా కొరత లేకుండా చూస్తామని అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గంలో 30,428 మంది రైతులకు రూ.20.07 కోట్లు జమైందన్నారు. ఈ సందర్భంగా రైతులకు మెగా చెక్కును, సబ్సిడీ విత్తనాలను అందించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మీ దేవి, డైరెక్టర్ జి.శివన్నారాయణ, ఇతర అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

టెన్నిస్‌లో మంగళగిరికి చెందిన భువన్ ప్రతిభ

ప్రజాశక్తి మంగళగిరి

విశాఖపట్టణం లోని గీతం యూనివర్సిటీతో ఈ నెల 17వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మంగళగిరి కి చెందిన దేవతి రంజిత్ కుమార్, లక్ష్మి జ్యోష్ణ దంపతుల ద్వితీయ కుమారుడు దేవతి భువన్ పాల్గొని, మొదటి బహుమతి సాధించి ప్రతిభ కనబరిచాడు. 11 సంవత్సరాలు వయసు కలిగిన దేవతి భువన్ విజయవాడ సిద్ధార్థ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ, ఫన్ టైం క్లబ్ నందు టేబుల్ టెన్నిస్ లో శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే మహారాష్ట్ర, పూణే, ఢిల్లీలలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో సత్తా చాటి ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా విశాఖలో జరిగిన ఛాంపియన్షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో పలువురు దేవతి భవన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ టేబుల్ టెన్నిస్ విజేత ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవతీ భగవన్నారాయణ మనుమడు.

టేబుల్ టెన్నిస్‌లో ప్రతిభ ఘనపరిచిన భువన్

విద్యార్థినులతో అతిథులు

జిల్లా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అధ్యక్షతన బుధవారం అరండల్‌పేటలోని గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యాలక్ష్మి, ప్రత్యేక మహిళా కోర్టు ఎక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.శివలీల, రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ సునీత, చేబ్రోలు ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ నాగరాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్త్రీ శక్తి అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు మెహందీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు కందుల జాన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

హియరింగ్ హ్యాండీక్యాప్డ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం నూతన కార్యవర్గానికి ఎపిజిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు ధృవీకరణ పత్రాన్ని వారికి అందచేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో జరిగిన ఏపీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా బి.కృష్ణకిషోర్, సహాయ ఎన్నికల అధికారిగా కె.విజయబాబు వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఎ. వెంకటరెడ్డి, సహాధ్యక్షులుగా విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె.రాజీవ్, కార్యదర్శిగా కె.గోపీచంద్, నిర్వహణ కార్యదర్శిగా భువన్‌కుమార్ సంయుక్త కార్యదర్శిగా విజయ్‌ప్రసాద్, కోశాధికారిగా రవికిషోర్, మహిళా కార్యదర్శిగా వెంకటసరిత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సుబ్బలక్ష్మి, శ్రీనివాస్, నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్, సిటీ అధ్యక్షులు ఎస్‌పిఎస్ సూరి పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వండి

జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాకు దళిత నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గత మూడేళ్లుగా హత్య, ఆత్మహత్యలకు పాల్పడిన ఎస్‌సి, ఎస్‌టిల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పలువురు దళిత నేతలు బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకువెళ్లారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, న్యాయవాదులు భూపతి సునీల్ కుమార్, పొందుగుల ప్రకాష్, మాల మహానాడు నాయకులు కాకుమాను రవి కలెక్టర్ తమీం అన్సారియాతో జిల్లాలో నమోదు అయిన ఎస్‌సి, ఎస్‌టి యాక్టుకు సంబంధించిన పెండింగ్ కేసుల గురించి, పోలీసులు, కలెక్టరేట్ సిబ్బంది వైఖరి గురించి చర్చించారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యకేసులో హతుడు మాలే శివన్నారాయణ కుటుంబ సభ్యులకు ఇంతవరకు ప్రభుత్వ ఉద్యోగం ఎస్సీ,ఎస్‌టి మంత్లీ పెన్షన్, ఇంటిస్థలం వ్యవసాయ భూమి మంజూరు చేయలేదన్నారు. గుంటూరు అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జొన్నలగడ్డ శ్రీకాంత్ బలవన్మరణం కేసులో, చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కోంద్రు కుమార్ ఎస్సీ ఎస్టీ యాక్ట్ బలవన్మరణం కేసులో, గుంటూరు అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కారంశెట్టి ఆనందరావు బలవన్మరణం కేసులో కేవలం ఎఫ్ఐఆర్ స్టేజి చార్జిషీట్ రిలీఫ్ మాత్రమే ఇచ్చారన్నారు. ఈ కేసుల్లో పోలీసులు కోర్టుల్లో చార్జిషీట్లు వేయని కారణంగా, పూర్తిస్థాయి నగదు రిలీఫ్‌తో పాటు, ఇతర రాయితీలు మంజూరు చేయలేదన్నారు. గుంటూరు జిల్లాకు హైకోర్టు దగ్గరగా ఉండడంతో నిందితులు ఎస్సీ ఎస్టీ కేసులపై స్టే ఆర్డర్లు తెచ్చుకుంటున్నారని, ఎస్సీ ఎస్టీలకు కూడా హైకోర్టు దగ్గరగానే ఉన్నా పోలీసుల కారణంగా న్యాయం దొరకటం లేదన్నారు. పోలీసులు స్టే వెకేషన్ పిటిషన్లు సకాలంలో వేయటం లేదన్నారు. కేసు నమోదులో, దర్యాప్తులో నేరానికి తగిన సెక్షన్లు వేయటం లేదని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు పోలీసులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నియమించలేదన్నారు. కనీసం జిల్లా అధికారులైనా ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు గురించి అధికారికంగా సమీక్ష చేయలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ నిమిత్తం ప్రకాశం జిల్లాకు రూ.ఏడున్నర కోట్లు నిధులు వచ్చి ఖర్చు కూడా అయిపోతే, గుంటూరు జిల్లాకు వచ్చిన రూ. రెండు కోట్లులో కనీసం రూ.50 లక్షల కూడా బాధితులకు చెల్లించలేదన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 95 ప్రకారం, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో బాధితులకు, సత్వరమే రిలీఫ్ మరియు అడిషనల్ రిలీఫ్ ఇచ్చేందుకు అత్యవసర సమావేశాన్ని నిర్వహించి సమీక్ష జరపాలని దళిత నేతల బృందం కలెక్టర్ తమీం అన్సారియాను కోరింది. వెంటనే నివేదిక తెప్పించి పరిశీలిస్తానని కలెక్టర్ తమీం అన్సారియా దళిత నేతలకు సమాధానం ఇచ్చారు.

మృతి చెందిన రాజేష్

బైక్ ఢీకొని భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కొల్లిపర

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ అమృతలూరు గ్రామానికి చెందిన మానుకొండ రాజేష్ (34)బుధవారం మృతి చెందాడు పోలీసుల సమాచారం మేరకు ఈనెల 17వ తేదీన రాజేష్ తన స్వగ్రామమైన అమృతలూరునుంచి వల్లభపురం గ్రామానికి సెంట్రింగ్ పనికి వచ్చి తిరిగి వెళుతుండగా దంతలూరు గ్రామం వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్నా మోటార్ బైక్ నడుపుతున్న వ్యక్తి అజాగర్తగా నడిపి రాంగ్ రూట్‌లో వచ్చి గుద్దడం వల్ల మానుకొండ రాజేష్ గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ చనిపోయాడు మృతుని భార్య రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టీ.కోటేశ్వర రావు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బాలల వారోత్సవాలు, దత్తతపై అవగాహన మాసోత్సవా లను తెనాలి ఐసిడిఎస్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బుధవారం శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయ గౌరీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా తెనాలి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లకు దత్తత ప్రక్రియ, ఊయల కార్యక్రమం, బాలల హక్కులు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం విజయగౌరి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల చేత పుట్టిన పిల్లలను చెత్త కుండీల్లో, రోడ్లపై వదిలేయకుండా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ టీం సభ్యులు వాకా లక్ష్మణ్‌నందన్ మాట్లాడుతూ బాలల హక్కుల ఉల్లంఘన కలగకుండా బాల్య వివాహాలను నిర్మూ లించాలని కోరారు. బాలకార్మికత్వాన్ని పూర్తిగా నివారిం చాలని తెలియజేశారు. బాలల హక్కుల ఉల్లంఘన జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీనంబరు 1098కు సమాచారం అందించాలని అన్నారు. రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలకు జిల్లాస్థాయిలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సేవలను సద్వినియోగపరచు కోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మణ్‌నందన్

27న తెనాలికి వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ప్రచురణలు నిర్వహిస్తున్న భారత జ్యోతి పురస్కార బహూకరణ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. నవంబర్ 27న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించనున్న బహుమతి ప్రధానోత్సవంలో ప్రత్యేక అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పాల్గొననున్నట్లు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాల యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2025 ఏడాది పురస్కారాన్ని ప్రముఖ సామాజిక సేవాకర్త పి.డి.కె రావుకు అందజేయనున్నట్లు ఆలపాటి పేర్కొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL.DIST. JUDGE :: GUNTUR

G.W.O.P. No. 1631 / 2025

Between:

Shaik Feroz SultanaW/o.Late Md.Rahamatulla Quadri, R/o.Meena Grand, Flat No.502,Sharaf Bazaar, Near Tukaram Rice Mill,Ponnuru(Town& Md),Guntur Dt. ....Petitioner

And

Nil. ...Respondents

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనర్లు తన మైనరు పిల్లలు అయిన 1)షేక్ ఆలియా మెహ్రీన్,2)షేక్ అఖీల్ మెహబూబ్ ఖాద్రీ యొక్క బాగోగులు, పోషణ వగైరాలు కొరకు మైనరు పిల్లలు తాలూకు వాటా ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కొరుచూ దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపు కొన వలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.23-12-2025**కి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై వారికిగల ఆక్షేపణలు, అభ్యంతరములు తెలుపుకొనగలరని యావన్మందికీ తెలియజేయడమైనది.

Schedule: Guntur Dist. Nallapadu Sub Dist. Guntur Municipal Corporation area Ankireddy Palem(V),D.No's.136/B, 138/A, 138/B, 140/A, 14/B-Plot No. 4 an extent 295sq.yards as per plan in which eastern side extent of 163.89 sq.yards out of an extent of Ac.10.70 cents being bonded by: **East:**Plot No.5,59ft,**South:**Plot No.27,25 ft., **West:**Remaining site in Plot No.4 belongs to Sakurathi Lalitha Kumari,59 ft.,**North:**30 ft. wide road,25 ft.Within the above boundaries an extent of 163.89 sq.yards or 137.03 sq.mts. of residential vacant site only.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:**23-12-2025.**

మిరియాల పవన్ కుమార్

పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్ : 88860 98480

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం. 70/2024 ఇన్ ఒ.యస్.నెం. 100/2018

బిట్వీన్:

కొడాలి నాగేశ్వర రావు. ...డి.హెచ్.ఆర్.

మరియు

దొప్పలపూడి చౌదరి. ...జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి, జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ది.08-12-2025కి వాయిదా వేసినారు.కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు **ది.08-12-2025న ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట జరుగు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.మరిన్ని వివరములకు డి.హెచ్.ఆర్.తరపు లాయరు గారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదించగలరు.

Schedule: Property situated in Guntur Dt., & Sub-Dt., Guntur Muncipal Corporation limits, Lakshmipuram, 3rd lane, Block No.1, TS.No.3/2 in which an extent of 505Sq.yds of site and apartments constructed there on with the name of Richi Apartments out of which an unspecified extent of 56 1/9 Sq.yds site and Flat No. G-3, having Door No.24-1-45 (New), Door No.5-89-8/A(old), constructed thereon is being bounded by: **East:**Chillara Ravi Kumar and others-101ft, **South:** RCC Building of Gottipati Choudary-45ft., **West:** Municipal Road-101ft., **North:**Municipal road-45ft., Within the above boundaries unspecified extent of 56 1/9Sq.yds site and consisting of Flat No.G-3 including with all amenities. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

మార్కెట్ విలువ : **Rs. 20,40,000/-**

డి.హెచ్.ఆర్.విలువ: **Rs. 25,00,000/-**

అమీనా విలువ:**Rs. 30,00,000/-**

వేలం తేది: **08-12-2025.**

ఫర్ ధర్ హియరింగ్:**15-12-2025**

నోట్: ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

దాసరి శ్రీనివాస రావు,

డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF HON'BLE 2nd SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

OS No 77 OF 2016

BETWEEN

Sri.G.Maheshweara Reddy ...PLAINTIFF

AND

1) Abhiram Infra Projects Pvt Ltd
2) Sri Alla Peri Reddy
3) M.Srinivas Reddy ...DEFENDANTS

TO

Sri M.Srinivas Reddy S/o M.Konda Reddy Age Major, Occ Business R/o H.No 11-26-15, Ramireddypet, Narasaraopet, Guntur District. A.P.

Please take notice that Plaintiff has filed the above suit for recovery of a sum of Rs 3,60,560/- against the you all defendants. That the above case is posted on 2/12/25, for your appearance before the Hon'ble court. As you are called upon to be present before the Hon'ble court in person or through your counsel and put forth your defense on **2-12-25** at **10.30** AM before the Hon'ble court, failing which orders will be passed in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

PRAMOD KINHALKAR

ADVOCATE

Off Flat No 209, Sylvan shelter , Gaddinnaram, Dilsukhnagar, Hyderabad -60.

Mobil No. : 9246545804

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA

I.A.No. 17/2022

O.S.No. 125 /2022

Sri A. Maheswara @ Mahesh, son of A. Narayana, Hindu, aged about 56 years, Business, residing at Kothapeta Village and Pendlimarry Mandal, YSR Kadapa District. **...Plaintiff**

Vs

1.A.Veeramma, wife of late Rama Subbanna, aged about 70 years, Hindu, Housewife,
2.A. Subbararyudu, son of late Rama Subbanna, aged about 56 years, Agriculturist,
Both are residing at Kothapeta Village, H/o Machunuru, Pendlimarri Mandal, Kadapa District.
3.M. Eswara Reddy, son of M. Veera Reddy, aged about 58 years, Hindu, Agriculturist, Machunuru Village, Pendlimarri Mandal, Kadapa District.
4. The State of A.P rep by Pricipal Secretary, Revenue Department A.P. Secretariat, Velagapudi, Amravathi, Guntur District.
5.The State of A.P. rep by its District Collector, Kadapa.
6.The R.D.O. O/o RDO Office, Kadapa City.
7. The Tahsildar, Pendlimarry Mandal, Kadapa District.
8. The Joint Sub-Registrar, Sub Registrar office, Kadapa.

...Defendants

NOTICE TO DEFENDANT No.4

ఇందుమూలముగా 4వ ప్రతివాది ఆయిన మీకు తెలియజేయడం ఏమనగా వాది (ప్లెంటిఫ్) మీ పై మరియు ఇతరుల మీద దావా దాఖలు చేసి ఉన్నారు సదరు దావా మీ నోటీసుకు గాను 28.01.2026వ తేదీన వాయిద వున్నది. కావున మీరు 28.01.2026వ తేదీన ఉ 10:30AM పై తెలిపిన మహారాజా శ్రీ కోర్టు నందు స్వయము గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేనిచో రాజా శ్రీ కోర్టు వారు మీ పై పరోక్షముగా తీర్మానించబడును అని ఇచ్చిన నోటీసు.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY, LL.M.,

Advocate for the plaintiff

Kadapa City.

Cell No. 98494 10091

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

డాక్యుమెంట్ నెం: 2397/2006

కృష్ణాజిల్లా, విజయవాడ నగర కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, అరండల్ పేట, అన్నదాన సమాజం రోడ్డు, డోర్ నెం: 28-22-16 రు వాస్తవ్యులు మొహమ్మద్ మీరా మొహిద్దిన్ గారి కుమారుడు మొహమ్మద్ ఖాశిం, వయస్సు 66 సం॥ లు వారిద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ మొహమ్మద్ ఖాశిం ది. 10-11-2025 వ తేదిన జిరాక్స్ నిమిత్తం మంగళగిరి పాత బస్టాండ్ వద్ద గల జిరాక్స్ షాపునకు వచ్చి చూడగా నా యొక్క బ్యాగ్ లో గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సదరు డాక్యుమెంట్ నెం 2397/2006, ది.18-04-2006 న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరాస్తి గుంటుపల్లి కాపురస్తులు మట్టుపల్లి గోపీచంద్ గారి కుమార్తె భారతి గారి వద్ద నుంచి కొనుగోలు వలన సంక్రమించినది. సదరు డాక్యుమెంట్ ది.10-11-2025వ తేదీన మంగళగిరి పాత బస్టాండ్ వద్ద పోయినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి మంగళగిరి సబ్-డి. యిలాకా మంగళగిరి మండలం చినకాకాని గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన చినకాకాని గ్రామం తాలూకు డోర్ నెం.1-54రు సమీపమున గల చినకాకాని గ్రామం తాలూకు డి.నెం. 238/2రు య. 10.65 సెంట్ల మింజుమలె నాకు పూర్తి హక్కులు కలిగి ఈరోజున నేను మీకు విక్రయించిన ప్లాటు నెం. 1 రులోని ఉత్తర వైపు భాగం తాలూకు ఖాళీ నివేశన

స్థలమునకు హద్దులు :-

తూర్పు : అ.33లు వెడల్పు గల జాయింటు రోడ్డు హద్దు అ.14.50 లు, దక్షిణం :ఈరోజన నేను మహమ్మద్ అబ్దుల్ అజీమ్ గారికి విక్రయించిన ప్లాటు నెం.1రులోని దక్షిణ భాగం తాలూకు స్తలం హద్దు. అ.50.0 లు, పడమర :- ప్లాటునెం.8 రు తాలూకు స్తలం హద్దు.అ.14.50 లు, ఉత్తరం :-యితరుల ప్లాట్ల స్తలం హద్దు అ 50.0 లు

ఈ హద్దుల మధ్య చ.గ. 80 లు లేక చ.మీ. 67.20ర్లు శేరీ మెరక ఖాళీ నివేశన స్థలం మాత్రం.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మెము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.

బుల్లా చందు, B.Tech, B.L.

బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B

అడ్వకేట్ & నోటరి,

గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్

డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,

మంగళగిరి **మంగళగిరి, గుంటూరు జిల్లా,**

తేది:19-11-2025 **సెల్ : 9394076578**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 92/2025

షేక్ సల్మా ..వాది

వర్సస్

అబ్దుల్ రెహమాన్ అలియాస్ షేక్ అబ్దుల్ రెహమాన్ .. ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

అబ్దుల్ రెహమాన్ అలియాస్ షేక్ అబ్దుల్ రెహమాన్ తండ్రి జక్రియా, వయస్సు 30 సం.లు, ముస్లిం, ఇంటి నెం.5-19, ముగ్గురోడ్, తాడేపల్లి టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా - 522501

పై O.S.No అనగా O.S.No.92/2025 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.Sలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.Sలో కోర్టు వారు 28-11-2025వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,

పాపుతోటి లావణ్య,

వాది తరపు న్యాయవాదులు,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సెల్ : 8639368889

JAGARLAMUDI CHANDRAMOULI COLLEGE OF LAW

(Sponsored by Nagarjuna Education Society)

JKC Nagar, Guntur.

ADMISSION NOTIFICATION - MANAGEMENT QUOTA

Courses Offered	3 Year LLB	5 year BA LLB	5 Year BBA LLB	LLM (CAL)	LLM (CSL)
Total Seats	180	120	60	20	20
Management Quota	36	24	12	4	4
Qualification	OC : 45% BC 42% SC/ST. 40% in Degree or its equivalent	OC : 45% BC 42% SC/ST. 40% in Inter or its equivalent	OC : 45% BC 42% SC/ST. 40% In Inter or its equivalent	Pass in LLB Degree	Pass in LLB Degree

Application forms for admission are available in College. Admissions will be made on 24-11-2025

For eligibility, admission and other details contact PRINCIPAL : 98485 50353

V.Kuppu Swamy, Secretary & Correspondent

ANDHRA CHRISTIAN COLLEGE OF LAW

Sponsored by Nagarjuna Education Society

Sambasivapet, Guntur.

ADMISSION NOTIFICATION - MANAGEMENT QUOTA

Courses Offered	3 Year LLB	5 Year LLB	LLM (CST)
Management Quota	36	24	4
Qualification	45% Marks in Degree or an equivalent Exam	45% Marks in Degree or an equivalent Exam	50% Marks in LL.B.

Application forms for admission are available in College. Admissions will be made on 30-11-2025

For eligibility, admission and other details contact : **9493502873, 9885674071**

Principal,

AC Law College

నోటీసు

మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.7/2024 ఇన్ ఒ.యస్.నెం.346/2018

బిట్వీన్:

రంగా సురేష్. ...డి.హెచ్.ఆర్.

మరియు

రావూరి వెంకట కృష్ణ వగైరాలు ...జె.డి.ఆర్స్.

టు,

3వ జె.డి.ఆర్ : రావూరి రత్నకుమారి,భర్త.వీర ప్రసాద్, నివాసం.డోర్ నెం.49/2,వరదరాజన్ వీధి,ముత్తు రాజన్ సలై,టి-నగర్, చెన్నై, తమిళనాడు.

పై నెంబరు అమలు పిటీషనులో 3వ జె.డి.ఆర్. అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.01-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు ఇ.పి. మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:01-12-2025

జె.శివరామకుమార్,

డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, తెనాలి,

గుంటూరు జిల్లా.

IN THE COURT OF PRL.SENIOR CIVIL JUDGE, GUNTUR

O.S .No.169/2025

బిట్వీన్:

Marripudi Seetharamaiah ...Plantiiff

And

Marripudi Komali ...Defendant

టు:

ప్రతివాది: Marripudi Komali W/o Srinivasa Rao, R/o. Flat No.506, Srinivasa Towers, NGD Colony 1st Line, Narasaraopet, Palnadu Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటిసులు పంపినను మీరు తీసుకొనక కాలయపన చేయుచునందున ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయనది ఏమనగా ది.25-11-2025 వ తేదికి వాయిదా వేసియున్నారు ఆ రోజు ఉదయం 10:30 ని॥లకు హజరై మీకు గల అక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:25-11-2025

కె.వసంత్ కుమార్

వాది తరపు న్యాయవాది, గుంటూరు.

సెల్: 9246483666

నిముషానికి 30 మంది కౌలురైతుల ఆత్మహత్య

- వ్యవసాయ భారాన్ని మోస్తూ అప్పులపాలు
- కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి హరిబాబు
- గుర్తింపు కార్డులు, రుణాలు, అన్నదాత సుఖీభవ, తుపాను నష్టంపై తీర్మానాలు ఆమోదం - నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - యడ్లపాడు

వ్యవసాయంలో 70 శాతం భూముల్ని సాగు చేస్తున్న కౌలురైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులో ముత్తవరపు సురేష్ కర్షక సదన్‌లో బొల్లు శంకరరావు నగర్‌లో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా 4వ మహాసభ బుధవారం జరిగింది. సభా ప్రాంగణంలో జెండాను సీనియర్ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు ఎగురవేశారు. పోపూరి రామారావు, బొల్లు శంకరరావు చిత్రపటాలకు నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న నష్టాల వల్ల అప్పులపాలైన కౌలురైతులు ప్రతి నిముషానికి 30 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, వీరి కుటుంబాలకు కనీసం పరిహారమైనా ప్రభుత్వాలు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయం గిట్టుబాటవ్వక చాలా కుటుంబాలు వ్యవసాయాన్ని వదిలేస్తున్నాయని, మరోవైపు అక్రమ సంపాదనతో రాజకీయాల్లోకి వచ్చిన వారు దేశాన్ని దోచుకోవడంతోపాటు వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గిన పాలకులు మొక్కజొన్న, సోయా పంటలతోపాటు పాల ఉత్పత్తులనూ సుంకాలు లేకుండా దిగుమతికి అనుమతించారని విమర్శించారు. ఆమెరికాకు మన రైతులను బలిపెడుతున్నారని, రైతులకు రక్షణ కరువైందని, కౌలురైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ పరిరక్షణ కోసం రైతులు, కౌలురైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయంలో అత్యధిక భాగాన్ని మోస్తున్న కౌలురైతులు రుణభారంతో అవస్థ పడుతున్నారని, గుర్తింపు కార్డులు లేని కారణంగా రుణాలు, అన్నదాత సుఖీభవ, ఇతర రాయితీలు వారికి దక్కడం లేదని చెప్పారు. భూ యజమానితో నిమిత్తం లేకుండా కౌల్దార్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు విజయ్‌కుమార్, కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, కార్యదర్శి జి.రవిబాబు సౌహార్ధ సందేశాలిచ్చారు.

మహాసభలో మాట్లాడుతున్న హరిబాబు

పలు తీర్మానాలు ఆమోదం

అన్నదాత సుఖీభవనను కౌలురైతులకూ వర్తింపజేయాలని, ఒకేసారి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని జమ చేయాలని, కౌలుచట్టంలో మార్పులు తెచ్చి కౌలురైతుల ందరికీ గురింపు కార్డులు ఇవ్వాలని, మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు సత్వరం పరిహారం ఇవ్వాలని, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో 20 శాతం వరకు తేమశాతాన్ని అనుమతించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదిచింది.

19 మందితో నూతన కమిటీ

కౌలురైతు సంఘం నూతన కమిటీని 19 మందితో మహాసభ ఎన్నుకుంది. వీరిలో ఆరుగురు ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా జి.పిచ్చారావు, ఉపాధ్యక్షులుగా కె.రామారావు, అమరలింగేశ్వరరావు, కార్యదర్శిగా వై.రాధాకృష్ణ, సహాయ కార్యదర్శులుగా టి.హనుమంతరావు, పి.మహేష్ ఎన్నికయ్యారు. మహాసభలో సంఘం సీనియర్ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావును సన్మానించారు.

పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

తేమ పేరుతో తిరస్కరించొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైతులు కిసాన్ కసాక్ యాప్‌లో బుక్ చేసుకున్న స్లాట్ క్యాన్సిల్ చేయకూడదని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశించారు. సత్తెనపల్లిలోని శ్రీలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం ఎక్కువగా ఉందంటూ తిరస్కరించకుండా కొనాలని సిసిఐ బయ్యర్‌ను ఆదేశించారు. సిసిఐ రెండో మిల్లులో కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల పత్తిని కొన్నారని అడిగారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తహశీల్ధార్ చక్రవర్తి పాల్గొన్నారు.

భూములు రి సర్వే ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

పాకాలపాడులో భూముల రీ సర్వే పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని పాకాలపాడులో చేపట్టిన భూముల రీ సర్వేను రీ సర్వే స్పెషల్స్ ఆఫీసర్ గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ వితోయా జాక్షారావు బుధవారం పరిశీలించారు. పల్నాడు జిల్లా సర్వే అధికారి సిహెచ్ భానుకీర్తితో కలిసి సర్వే గ్రౌండ్ ట్రూతింగ్‌ను తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ భూముల సర్వే సిబ్బందికి హద్దులు చూపి వారికి దస్తావేజులు అందించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి సర్వే ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే శివశ్రీనివాసులు, మండల సర్వేయర్ టి.విజయ్ కుమార్, ఆర్ఐ బోసుబాబు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి భవన నిర్మాణ కార్మికుల ధర్నాకు తరలిరండి

ప్రజాశక్తి - వినుకొండ

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుకు అడ్డంకిగా ఉన్న మెమో నంబర్ 1214ను రద్దుచేసి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో నరసరావుపేటలో గురువారం నిర్వహించే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు తరలిరావాలని సంఘం నాయకులు ఎ.ఆంజనేయులు కోరారు. ఈ మేరకు పట్టణంలోని లక్ష్మీహాల్ సెంటర్, వెల్లటూరు రోడ్డు, చెక్ పోస్ట్ సెంటర్, సుబ్బమ్మ డిక్కీ తదితర ప్రాంతాల్లోని భవన నిర్మాణ కార్మికుల అడ్డాల్లో బుధవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వెంకటప్పయ్య, చాంద్ బాష, శ్రీనివాసరావు, బాషా, దుర్గాప్రసాద్, కొండలు, పాల్గొన్నారు.

గతేడాదికంటే మెరుగైన ఫలితాలు సాధించాలి : డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గతేడాది 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో పల్నాడు జిల్లా ప్రథమ స్థానం సాధించి అగ్రగామిగా నిలిపిందని, ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు, ఉత్తీర్ణత శాతం సాధించేలా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు పల్నాడు జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.చంద్రకళ ఆదేశించారు. నరసరావుపేట మండలం కోటప్పకొండ జెడ్‌పి పాఠశాలను డిఇఒ బుధవారం తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వివిధ తరగతుల్లోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులను డిఇఒ ఆదేశించారు.

అర్హతున్నా సాయం అందకుంటే 155251కు ఫోన్ చేయండి



ప్రజాశక్తి - వినుకొండ : రైతు ప్రగతే రాష్ట్ర ప్రగతి అన్న విధానంగానే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లిలో బుధవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల జమ సభను నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గంలోని 45,898 మంది రైతు కుటుంబాలకు రూ.31.04 కోట్లను విడుదల చేశారు. రైతులకు మెగా చెక్కును అందించిన జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఉద్యానపంటల హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఉద్యాన, కూరగాయల పంటలకు ఎకరాకు పందిళ్లకు రూ.లక్ష వరకు సాయం చేస్తున్నామని చెప్పారు. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందిస్తున్నామన్నారు. తొలుత బొల్లాపల్లిలో సాగు చేసిన మిరప, పొగాకు పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. పొలాల్లోనే రైతులతో కలిసి భోజనం చేశారు. అర్హత ఉన్న ఏ రైతుకైనా సాయం అందకపోతే టోల్‌ఫ్రీ నంబర్ 155251కు ఫోన్ చేయాలని సూచించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు చెక్కులను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందించి మాట్లాడారు. నియోజకవర్గంలో 35 676 మంది రైతులకు రూ.23 కోట్ల 26 లక్షలు అందించామని తెలిపారు. గత రెండేళ్లలో మొత్తంగా రైతులకు రూ.50 కోట్లకు పైగా నియోజకవర్గంలో అందించామని చెప్పారు. పంటలకు మద్దతు ధరలు ఇవ్వడంతోపాటు విత్తనాలు, ఎరువులు అందించామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకులు కళ్లం హరనాథ్‌రెడ్డి, ఎడిఎ శ్రీకృష్ణదేవరాయలు, వ్యవసాయాధికార్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు : మండలంలోని గారపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హాజరై చెక్కులు అందించారు. టిడిపి జిల్లా కార్యదర్శి ఎ.రమేష్, మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, నాయకులు పి.రామారావు, ఎం.సాగర్ పాల్గొన్నారు.

మార్చినాటికి టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వచ్చే ఏడాది మార్చి నాటికి టిడ్కో ఇళ్లను పూర్తిచేసి పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందిస్తామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలను బుధవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ 2014-19లో అప్పటి టిడిపి ప్రభుత్వం పిడుగురాళ్ల పట్టణంలో 6 వేల ఇళ్లు మంజూరు చేసి 2832 ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, 1236 గృహాల నిర్మాణం పూర్తయ్యిందని చెప్పారు. 365 అడుగుల గృహానికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షన్నర, రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండున్నర లక్షలు సబ్సిడీ ఇస్తాయని, మిగతా మొత్తాన్ని లబ్ధిదారుడు భరించాల్సి ఉంటుందని తెలిపారు. 300 అడుగుల గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షన్నర, రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదున్నర లక్షలు సబ్సిడీ అందిస్తుందని లబ్ధిదారుడు ఏమి చెల్లించనవసరం లేదని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త స్కీం ద్వారా పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీటిని పంపించేందుకు స్కీమ్ ఏర్పాటు చేసిందని, ఆ స్కీంను టిడ్కో గృహాలు కూడా సరఫరా చేపిస్తామని తెలిపారు. నీటి సరఫరా, డ్రెయినేజీ, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, పార్కులు మొత్తం ఏర్పాటు చేస్తామని చెప్పారు. పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ చిన్న సుబ్బారావు, కమిషనర్ శ్రీనివాసరావు, టిడ్కో ఏఈ పద్మ పాల్గొన్నారు.

మినపకు తెగులు
రైతుకు దిగులు

ముడుచుకుపోయిన మినప పూలను చూపిస్తున్న రైతు, తెగులు బారిన పడిన మినప పంట

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రకృతి మినప రైతుపై కక్ష కట్టిందేమో అనిపిస్తుంది. మినపు పంటకు తెలుగుళ్లు సోకడంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఆగస్టులో కురిసిన అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నీటిపాలైనది. తిరిగి రెండోసారి విత్తు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఖరీఫ్‌లో మెట్ట భూములపై వేసిన పంట వాతావరణ మార్పులతో మరోసారి నష్టాలను చవిచూసే పరిస్థితి ఏర్పడింది పైరగాలి వీచే సమయంలో (దక్షిణం వైపు నుండి ఉత్తరం వీచే గాలి) తుఫాన్ గాలి (ఉత్తరం వైపు నుండి దక్షిణం వీచే గాలి) వేస్తుందని ఈ గాలి మినప పంటకు అనుకూలం కాదని రైతులు తెలిపారు. దీని ప్రభావం దిగుబడిపై తీవ్రంగా ఉంటుందన్నారు. వాతావరణంలో ఈ మార్పు వలన పంట తెగులు బారినపడి పూత దూసుకుపోతుందని వారి భాషలో రైతులు తెలిపారు. ఎకరాకు 7 నుండి 8 బస్తాలు దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం నాలుగు బస్తాల కన్నా ఎక్కువ దిగుబడి ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు నాలుగు సార్లు పురుగుమందు కొట్టవలసి వస్తుంది ప్రతిసారి 2000 రూపాయలు ఖర్చవుతుంది అన్నారు విత్తనాలు కొనుగోలు ఎద పెట్టడం నుండి నూర్పిడి వరకు దసలవారీగా పెట్టుబడి 30 వేల రూపాయల వరకు అవుతుంది అన్నారు. కౌలు 40 వేల రూపాయలు పంట పండించిన లేకపోయినా కౌలు చెల్లించాల్సిందేనని రైతులు తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్లో రెండో పంట పైనే ఆధార పడవలసి వస్తుందన్నారు. రెండో పంటగా రబీలో మొక్కజొన్న సాగు చేస్తామని అప్పటి వాతావరణ పరిస్థితులు గిట్టుబాటు ధరలు అనుకూలిస్తే లాభాలు లేకపోయినా కనీసం కౌలు పెట్టుబడిన వస్తుందని లేనిపక్షంలో మొత్తం నష్టపోవాల్సి వస్తుందని దుగ్గిరాల గ్రామానికి చెందిన కౌలు రైతు వల్లూరు కోటేశ్వరావు తెలిపారు తాము 7 ఎకరాలు కౌలుకు వేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా దాదాపు 1200 ఎకరాలలో సాగు జరుగుతుంది. మెట్ట భూమిపై సాగు చేసే ఈ పంట కఅష్ణా నది పరివాహక లంక ప్రాంతాల్లో అధికంగా సాగు చేస్తున్నారు. తరచు వరదలు రావడంతో పసుపు పండించే రైతులు దుంప కుళ్ళు బారిన పడటంతో స్వల్ప కాలపు పంట అయినా మినప పంటపై దృష్టి సాధించారు. దీంతో మండల వ్యాప్తంగా మినప సాగు పెరిగింది.

మాట్లాడుతున్న సిఐటియు రాజధాని డివిజన్ కోకన్వీనర్ రవి

23న చలో తాడేపల్లి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈనెలలో 23వ తేదీన చలో తాడేపల్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కో కన్వీనర్ ఎం.రవి బుధవారం పిలుపున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో తాడేపల్లిలో జరగనున్నాయని తెలిపారు. 23న కార్మిక ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీలో రాజధాని ప్రాంతం నుండి వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, స్కీం వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవి విజ్ఞప్తి చేశారు. రెండు రోజులు పాటు తాడేపల్లిలో జరగనున్న సిఐటియు గుంటూరు జిల్లా మహాసభలలో రానున్న కాలంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను తీసుకోనున్నదని రవి తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సిఐటియు మహాసభ జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి

సిఐటియు జిల్లా మహాసభలు సందర్భంగా ఈనెల 23వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తాడేపల్లిలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం 11వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తాడేపల్లి పట్టణంలోని కృష్ణుడు గుడి సెంటర్లో మున్సిపల్ కార్మికుల మత్సర్ పాయింట్ వద్ద బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. 8 గంటల పని విధానం న్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా సతీష్, నాని, రాంబాబు, కామాక్షి, మేరీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కేంద్రం కాలనీ లో సిడి యాక్సెస్ రోడ్ కు అనుసంధానంగా నిర్మించే స్టీల్ బ్రిడ్జి కోసం ఇల్లు కోల్పోయే బాధితులకు 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని సి ఆర్ డి ఏ కమిషనర్ కన్నబాబుకు బుధవారం సిపిఎం, వైసిపి ఆధ్వర్యంలో బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత 46 ఏళ్ల నుండి కే ఎల్ రావు కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అప్పటినుండి క్రమం తప్పకుండా ఇంటి పన్నులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. గతంలో పంచాయతీ, మునిసిపాలిటీ అధికారులు, ప్రభుత్వం రోడ్లు, లైట్లు, మంచినీటి కుళాయిలు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించిన సంగతిని గుర్తు చేశారు. తాము విజయవాడ నగరం మీద ఆధారపడి, ముఠాపనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. తమకు ప్రభుత్వం ఇస్తానంటున్న పత్నమయ స్థలం విజయవాడ నగరంలో ఇవ్వాలని కోరారు. తాము ఇల్లు నిర్మించుకొని స్తోమత లేని వారమని, నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. కమిషనర్ను కలిసిన వారిలో సిపిఎం నాయకులు ఎం రవి, డి.శ్రీనివాస్ కుమారి, డి.వి.భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, వైసీపీ నాయకులు సిహెచ్.సుబ్బారావు, ఎండి సర్దార్ తదితరులు ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఫార్మా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, మాట్లాడుతున్న ఉపకులపతి ప్రొఫెసర్ గంగాధరరావు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫార్మా ర్యాలీ

ప్రజాశకి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజున ఫార్మా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గంగాధరరావు విచ్చేశారు. విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, రిజిస్ట్రర్ ప్రొఫెసర్ సింహాచలం విచ్చేశారు. ముందుగా ఫార్మసీ కళాశాల ప్రాచార్యులు ప్రొఫెసర్ తేజో మూర్తి మరియు ఎన్పిడబ్ల్యూ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ మస్తానమ్మ మాట్లాడుతూ ఈ వారం రోజులు నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన ఉపకులపతి ప్రొఫెసర్ గంగాధర్ రావు మాట్లాడుతూ వైద్యరంగంలో ఫార్మసిస్టుల యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచారు. సమాజానికి ఫార్మసిస్టులు చేస్తున్న మరియు చేయాల్సిన సేవల గురించి వివరించారు. తరువాత డాక్టర్ కె.ఇ.ప్రవల్లిక విద్యార్థుల చేత మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ దేవినేని జ్యోతిర్మయి, యూనివర్సిటీ ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి పరిమి, డాక్టర్ కే.విజయ్ కిషోర్ మరియు ఇతర అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

351వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 351వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో నాగబాబు, ఎస్ పుష్పలీల, శారద, లక్ష్మీ, మల్లేశ్వరి కూర్చున్నారు. దీక్షలను కూరపాటి స్టీవెన్ అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ కార్మికుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వ్యవహ రేంచడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంకయ్య, బాషా, పిచ్చయ్య, డి.శివకుమారి, సూరి, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, సాంబశివరావు, రమాదేవి, సారమ్మ, ఇమాంబి, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా నియమితులైన డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

పలువురు డైరెక్టర్లకు సత్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల కూటమి ప్రభుత్వం నియమించిన తాడేపల్లిలోని పలువురు నాయకులకు రాష్ట్ర, నియోజకవర్గ స్థాయిలో పలు శాఖల్లో నియమితులైన డైరెక్టర్లను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎం ఎస్ ఐడీసీ) చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ ఉద్దంటి నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ దుబాయ్ మస్తాన్, మంగళగిరి శివాలయం డైరెక్టర్ తిరుమలశెట్టి మురళీకృష్ణలకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబటి తిరుపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆ దేశాలతో తాడేపల్లిలోని పలువురికి రాష్ట్ర, నియోజకవర్గస్థాయిల్లో డైరెక్టర్లుగా నియమించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటి కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, జనసేన ఎంటిఎంసి ఉపాధ్యక్షులు సాదు చంద్రశేఖర్, చాముండేశ్వరి, కూటమి నాయకులు తోట సాంబశివరావు, పుల్లెపు భాస్కర రావు,మోహన్ రావు,శేషగిరి , భావనారాయణ, కేళి వెంకటేశ్వరరావు, కాశిమాల దినేష్ చక్రవర్తి, ప్రకాష్ జీలగ కళ్యాణ్, వినయ్, చక్రి, ప్రశాంత్, శంకర్, దుర్గబాబు, వెంకటేశ్వర్లు, కిలాని శ్రీను, గణ, బాలాజీ, మహేష్, వెంకటేశ్వరరావు, అల్లం నాగమల్లేశ్వరరావు, నంద్యాల శ్రీనివాసరావు, శివ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా అందజేత

ప్రజాశక్తి - వెల్దుర్తి

ఆపత్కాలంలో కార్యకర్తలకు టీడీపీ రూ.100 సభ్యత్వం అండగా ఉంటుంది మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొదిలవీడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బెల్లంకొండ శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ సభ్యత్వం ప్రమాదబీమా రూ.5 లక్షల చెక్కును భార్య లక్ష్మీదుర్గకు ఎమ్మెల్యే అంద జేశారు. జూలకంటి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా టీడీపీ పాటు పడుతోందని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎం.రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ ఎస్.ప్రసాద్, ఎస్.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి రవి

సిబ్బందిపై జిల్లా వైద్యాధికారి ఆగ్రహం

ప్రజాశక్తి-ఈపూరు

జ్వరాలతో మంచం పట్టిన ఊడిజర్ల ఎస్సీ కాలనీని బుధవారం జిల్లా వైద్యాధికారి రవి సందర్శించారు. కాలనీలో మురుగు కాలవలను పరిశీలించారు. జ్వర పీడిత బాధితులతో ఆయన మాట్లాడారు. రోజువారి జ్వరం కేసులు నమోదవుతుండగా సిబ్బంది మాత్రం తూతూమంత్రంగా ఒకరోజు వైద్యశిబిరం ఏర్పాటు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వే పై వైద్య సిబ్బందిని ప్రశ్నించగా వారు చెప్పిన సమాధానం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు దోమతెరలు వినియోగించాలని కాలనీవాసులకు సూచించారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీకి విద్యార్థికి ఎంపిక

ప్రజాశక్తి - నాదెళ్ల

మండలంలోని సాతులూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన సిద్ధాబత్తుని మోహన లక్ష్మి బుధవారం మేడికొండూరు మండలం కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17 బేస్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపికైంది. ఈనెల 26వ తేదీన కర్నూలు జిల్లా అహోబిలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పల్నాడు జిల్లా తరపున ఆడుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

మోహన లక్ష్మి

ఎస్సీ కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ

మండలం, జాల్లపాలెం గ్రామంలో ఇటీవల ఇల్లు కూలి వేతకుగురై తీవ్రంగా నష్టపోయిన ఎస్సీ కుటుంబాలను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పరామర్శించారు. బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి తక్షణమే ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పుడూ పేదల, బలహీన వర్గాల పక్షానే ఉంటుందని తెలిపారు. అధికారులకు పునరావా సం, ఆర్థికసాయం, భద్రతాచర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

సిద్ధు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పోలేబోయిన సిద్దు తల్లి పోలేబోయిన లింగమ్మ (90) వృద్ధాప్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సిద్ధు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తాళ్లపల్లి చేరుకొని లింగమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండగా వుంటుందని చెప్పారు.

ఐక్యతా ర్యాలీని ప్రారంభించిన ఎంపీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ "మై భారత్ గుంటూరు" ఆధ్వర్యంలో బుధవారం నరసరావుపేటలో ఐక్యత ర్యాలీని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ సర్దార్ 150 ఐక్యత ర్యాలీ ఎస్ఎస్ కాలేజ్ వద్ద ప్రారంభమై పల్నాడు రోడ్డు వరకు కొనసాగింది. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నమని అన్నారు. కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ వ్యక్తిగత ప్రాంతీయ ప్రయోజనాల కంటే దేశ సమైక్యతా గొప్పదని చాటి చెప్పిన సర్దార్ పటేల్ ఆధు నిక భారత దేశానికి పునాదులు వేయడానికి అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మేరా యువ భారత్ గుం టూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ షేక్ యాసఫ్ అలీ, ఆర్డీఓ కే మధులత, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్, తహశీల్దార్ కే వేణుగోపాల్, బిజెపి నాయకులు జన్నాభట్ల ఆదిత్య, బిజెవై ఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పి.మహేష్, ఎస్ ఎస్ ఎన్ కాలేజ్ ప్రెసిడెంట్ కపిలవాయి విజయకుమార్, సెక్రటరీ, కరెస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, రోటరీ క్లబ్ సుమిత్ర కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సరళ కుమారి పాల్గొన్నారు. తొలుత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ, కలెక్టర్, అధికారులు

సైబర్ భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలోని ఎంఏఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ బుధవారం నాదెండ్ల మండలంలోని అమీన్ సాహెబ్ పాలెంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా "సైబర్ భద్రత - మీరు క్లిక్ చేసే ముందు ఆలోచించండి" అనే థీమ్‌తో గ్రామ యువత, విద్యార్థులు, ప్రజలకు సైబర్ మోసాల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్, ఓటీపీ షేర్ చేయడం, గోప్యతా సెట్టింగ్స్ వంటి సైబర్ భద్రతా అంశాలపై సరళంగా వివరించారు. యువత, మహిళలు, విద్యార్థులకు ఆన్లైన్ లావాదేవీలు సుర క్షితంగా చేసుకునే విధానాలు, బలమైన పాస్వర్డ్ సృష్టించడం గురించి తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.షాలేం రాజు, ఫ్యాకల్టీ జె.శంకర్ యాదవ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానిక పోలీసు అధికారులు, బ్యాంక్ సిబ్బంది, గ్రామ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాలను ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ప్రాలెంగర్ 11,12,13 సచివాలయాల ను బుధవారం నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ ఏం. జస్వంత్‌రావు తనిఖీ చేశారు. ఆయన సచివాలయాలలోని అటెండెన్స్ రిజిష్టర్,మూమెంట్ రిజిష్టర్ పరిశీలించారు. ఈ తనిఖీల్లో కొంతమంది సెక్రటరీలు అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకాలు నమోదు చేయకపోవటం, ఆన్లైన్‌లో నమోదై ఉండటం గమనించారు. కొంత మంది సచివాలయ సెక్రటరీలు సర్వేల కొరకు ఫీల్డ్‌కు వెళ్లడం, మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయక పోవటం గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూసుకోవాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులకు ఉదయం 10.30 నుండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంటసెక్షన్ గుమాస్తా ఉన్నారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రూ.118కోట్లు రుణాలు మంజూరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బ్యాంకులు అందిస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని రుణాలను సకాలంలో చెల్లించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణం భవన చంద్రటౌన్ హాల్‌లో ఎస్.బి.ఐ ఆధ్వర్యంలో 5555 మందికి రూ 118 కోట్ల రుణాలు ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆలోచన మేరకు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు కేంద్ర, రాష్ట్ర పథకాలు రాయితీ ఋణాలపై అవగాహన చేపట్టి బ్యాంకుల నుండి అందించడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఇంటికి రుణ సదుపాయాలు అందించి స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించాలని ప్రతి ఒక్కరికి బ్యాంకు నుంచి వేగంగా ఋణం అందించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిడిపి అభివృద్ధి చెందాలని చెబుతుంటారని గుర్తు చేశారు. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకర్ల సమావేశాలు ఏర్పాటు చేస్తే రుణాలు కోసం ప్రజలు బ్యాంకుల వద్దకు రావడం మామూలేనని, ప్రజల వద్దకే బ్యాంకర్లు వెళ్లి అర్హులైన వారికి రుణ సహాయాన్ని అందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయిలో రుణ వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అర్హులైన వారికి రుణాలు అందజేయాలన్నారు. తద్వారా ప్రజలకు బ్యాంకుతో సంబంధాలు మెరుగుపడి పెరుగుతాయన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వ్యాపారంలో మహిళలకు బ్యాంకుల ద్వారా సకాలంలో రాయితీ ఋణాలు అందించాలని ఉద్దేశ్యంతో టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నో చేపడుతుందన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ పి.రవికుమార్, మక్కెన మల్లికార్జునరావు,జనసేన నాయకులు జిలాని , కపిలవాయి విజయ్ కుమార్, డీఆర్డీఏ అధికారులు, బ్యాంకు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆరవ రోజూ కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరోవరోజైన బుధవారం మహిళాదినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఇన్నర్ వీల్‌క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు నార్నే జయలక్ష్మి అధ్యక్షత వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తేళ్లసుబ్బారావు హాజరయ్యారు. మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, తొలి స్వాతంత్ర సమర ఉద్యమ నాయకురాలు ఝాన్సీ లక్ష్మి బాయి బుధవారం జన్మించటం యాధృచ్ఛికం అన్నారు. వీరు మహిళలందరికీ స్ఫూర్తి అన్నారు. ఇందిరాగాంధీ పుస్తక పఠనం ద్వారా గొప్ప రాజనీతిజ్ఞురాలుగా పేరు పొందింది అన్నారు. జూనియర్ విద్యార్థులకు, సీనియర్లకు విడివిడిగా చిత్ర లేఖనం, ముగ్గులపోటీ నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమ ప్రముఖుల చిత్రపటాలకు పూల మాలలు వేసి స్మరించారు. విద్యార్థులచే పుస్తకపఠన ప్రతిజ్ఞ చేయించారు. ఇన్నర్ వీల్‌క్లబ్ పెద్దలు పి.సుగుణ, నాగ మణి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు చుక్క విన్సెంట్‌పాల్‌తో పాటు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, గ్రంథాలయాభివృద్ధి కమిటి కార్యదర్శి డాక్టర్ దార్లబుజ్జిబాబు, సభ్యులు గోరంట్ల నారాయణ గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సిబ్బంది సరోజినీ, సలోమి, అచ్చమ్మ, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

పట్టణంలోని గ్రంథాలయంలో కవిసమ్మేళనం కార్యక్రమం లో 'నాకు నచ్చిన కవిత' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి శివపార్వతి అధ్యక్షత వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగుశాఖ ఉపాధ్యాయులు కోసూరి రవికుమార్, రాపోలు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలనీ, బాల్యం పుస్తకాలతో స్నేహం చేస్తే భవిష్యత్తు బంగారుబాట అవుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి గోపతోటి మోక్ష గీతిక నాన్న కవితను వినిపించి విజేతగా నిలిచింది. విజేతకు ప్రథమ బహుమతిని అతిథులు రవికుమార్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు.

ప్రజాశక్తి - మాచర్ల

బుధవారం స్థానిక గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రంథాల ఇన్‌ఛార్జి అధికారి ఎం.మిర్రీ అధ్యక్షత వహించారు. సచివాలయ మహిళా పోలీస్ నాగమణి దిశా చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో గాదె కిరీట్ రెడ్డి శ్రీనివాస్ స్వరూప కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఒలంపస్ పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆటల పోటీలు మానసిక పునరుత్తేజానికి, శరీర దృఢత్వానికి దోహదపడతాయని భాష్యం విద్యాసంస్థల జెడిస్ ఓ ప్రమీల రాణి తెలిపారు. భాష్యం స్కూల్ గ్రౌండ్‌లో ఒలంపస్ క్రీడోత్సవాలు బుధవారానికి చివరి దశకు చేరాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గట్టు రంగారావు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేందుకు ఆటల పోటీలు దోహదపడతాయని, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ వాసు మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న ఘటనలను ఎదుర్కోవాలంటే సమాజంపై అవగాహన కలిగి ఉండాలనీ, రాష్ట్రంలో ఎక్కడ ఏ పోటీలు జరిగిన భాష్యం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. విద్యార్థులు పలు విభాగాల్లో ఖోఖో, క్రికెట్, కబడ్డీ, రన్నింగ్‌రేస్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్కులను తాకట్టు పెట్టటం దారుణం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని ఒకటి, రెండు పార్కులు తప్ప మిగిలినవన్నీ అధ్వాన్న స్థితిలో ఉన్నాయనీ, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు, పిల్లలకు ఆహ్లాదాన్ని, శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నేత జమాల్ బాషా మున్సిపల్ అధికారులను, శాసనసభ్యులను కోరారు. బుధవారం ఆయన సాంబశివనగర్ పార్కు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ స్విమ్మింగ్ పూల్‌పేరుతో గుంతలు, గుంతలుగా తవ్వారని, వాటిని వెంటనే పూడ్చి స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేసి వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రముఖంగా గాంధీపార్కును గత ప్రభుత్వ హయాంలో తాకట్టు పెట్టటంతో అభివృద్ధి నిలిచిందనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి పార్కులను అభివృద్ధికి ఎక్కువ నిధులను కేటాయించి పూర్తిగా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

పిఎసిఎస్‌ల ద్వారా మెరుగైన సేవలు

ప్రజాశక్తి-ఈపూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని సొసైటీ ఛైర్మన్ వి.హనుమయ్య అన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవాలలో భాగంగా బుధవారం ఈపూరు పిఏసి ఎస్‌లో హనుమయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ఎంఎస్ఎంఈ అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ రావర్ల జగ్గారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలు అందించాలన్నారు. ఛైర్మన్ హనుమయ్య మాట్లాడుతూ నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, పశువులదాణా అందుబాటులో ఉన్నాయన్నారు. ధాన్యం, మొక్కజొన్నను కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ మహేష్, పల్నాడు జిల్లా మేనేజర్ లోకేష్, సొసైటీ డైరెక్టర్లు అయినాల కోటేశ్వరరావు, చిందుకూరి నరసింహా రావు, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి పోకా కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న రెవ. ఫాదర్ గోవిందు బాలస్వామి

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి - రెంటచింతల

నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు అని నెహ్రూ బలంగా నమ్మేవారని, పిల్లల కోసం నిరంతరం ఏదో చేయాలని తపిస్తూ ఉండేవారని దేశ అభివృద్ధిలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూపాత్ర ఎంతో కీలకమైందని నెహ్రూ అడుగుజాడలలో విద్యార్థులునడిచి భవిష్యత్తులో దేశాభివృద్ధికి తోడ్పడాలని స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రెవ. ఫాదర్‌గోవిందు బాలస్వామి కోరారు. బుధవారం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా హెచ్ఎం.దుర్గాప్రసాద్‌తో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసినసేవలను కొనియాడారు. పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. పాఠశాల పూర్వవిద్యార్థి, ఉపాధ్యాయులు సహృదయం కలిగిన దాత తిరుమలరెడ్డి లూర్దుమర్రెడ్డి అందచేసిన రూ.45 వేల ఆర్థికసాయాన్ని 13 మంది నిరుపేద విద్యార్థులకు అందజేశారు. వి.శ్రీనివాస రావు, ప్రవీణ్‌కుమార్ ఎం.రాంబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

శాఖ గ్రంథాలయంలో పలు పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం మంగళగిరి శాఖా గ్రంథాలయంలో మెహంది పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఎల్ఎం చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్.ఆరోగ్యం, సిబ్బంది కృష్ణ, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ ఉపాధ్యాయురాలు సుమతి పాల్గొన్నారు..

చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

బాప్టిస్ట్‌పేటలో సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని బాప్టిస్ట్‌పేటకు చెందిన బుల్లా రమేష్ బాబుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్ బాబు, సీనియర్ నాయకులు పోలుమాట్ల ప్రేమ్ కుమార్, 15వ వార్డు అధ్యక్షులు మాతంగి రవి కిరణ్, సెక్రటరీ బుల్లా పిచ్చయ్య, బుల్లా ఆనందరావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా, తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో మహిళా సాధికారత పై ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భారత మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు (హరివిల్లు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎం.జ్యోతి, డి.సునీత, టి.జయశారద, గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ పరమేశ్వరి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్యాల పోటీలు, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఇందిరా గాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు,విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి రావడానికి సంబంధించి ప్రోత్సహించి స్నాక్స్ అందజేశారు.

సంతకాలు సేకరిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక 15వ వార్డు బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ వైసీపీ ఉపాధ్యక్షులు కలకోటి బోయేజు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డి.వేమారెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు, జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు దాసరి రాజు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలకు కారణం

ప్రజాశక్తి - తెనాలి

వాహనాలు నడిపే క్రమంలో తీవ్ర నిర్లక్ష్యమే అధిక శాతం రోడ్డు ప్రమాదాలకు కారణమని త్రీ టౌన్ సీఐ ఎస్ సాంబశివరావు అన్నారు. స్థానిక చెంచుపేట ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద బుధవారం వాహనాలను తనిఖీలు నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు ప్రయాణించడం, అధిక శాతం మైనర్లు ద్విచక్ర వాహనాలను అధిక స్పీడుతో నడపడాన్ని పోలీసులు గమనించారు. అలాంటి వాహనాలను నిలుపు చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ ఉదయం 7 నుంచి 9, సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో చెంచుపేట ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ఫిర్యాదులు అందాయన్నారు. డిఎస్‌పి బి.జనార్ధనరావు ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. లైసెన్స్ లేకుంటే రూ. 10వేల వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు అదేవిధంగా మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.ప్రకాష్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజావైద్యం... ప్రజల హక్కు

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక క్రిస్టియన్ పేటలో బుధవారం వైఎస్ఆర్‌సిపి నాయకులు సంతకాలు సేకరించారు. వైఎస్ఆర్‌సిపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఈటె నాని, పట్టణ కార్యవర్గ సభ్యుడు ఇసుకపల్లి అనిల్ కుమార్, తాడేపల్లి పట్టణ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ఇసుకపల్లి కుమారి, ఇసుకపల్లి బాలస్వామి, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఎం.యువరాజు, 3వ వార్డు యువజన విభాగ కార్యదర్శి ఇసుకపల్లి సిద్ధు, ఇసుకపల్లి కిరణ్, ఇసుకపల్లి సతీష్ , ఇసుకపల్లి రవి పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న నాయకులు

ప్రతి పౌరుడికి మరుగుదొడ్డి కల్పించడం ప్రాథమిక హక్కు

ర్యాలీలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రతి పౌరుడికి మరుగుదొడ్డి సౌకర్యం కల్పించడం ఒక ప్రాథమిక మానవ హక్కు అని గుంటూరు డిడబ్ల్యూఎస్‌సి, జిల్లా కన్సల్టెంట్ జోసెఫ్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో బుధవారం నిర్వహించారు. నారాకోడూరు గ్రామ సర్పంచ్ వెలగ సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ర్యాలీ, సమావేశ కార్యక్రమంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొని మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం గురించి అవగాహన కల్పించారు. జోసెఫ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ అమల విసర్జన రహిత హోదాను సాధించామన్నారు. ప్రతి పౌరుడు మరుగుదొడ్డిని తమ ఇంటి గౌరవంగా, కుటుంబ ఆరోగ్యానికి భరోసాగా భావించి, దానిని శుభ్రంగా ఉంచే అలవాటును పెంచుకోవాలని, అప్పుడే, భారతదేశం నిజంగా బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా మారి, ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలబడుతుంది. కార్యక్రమంలో ఎల్ డబ్ల్యూ ఎం కోఆర్డినేటర్ ఉదయ్ పూర్ణ చంద్రరావు , పంచాయతీ కార్యదర్శి నాయక్ , ఎంపిఓ , ఎస్‌బిఎం, ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, సైన్స్ ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ వెలగ గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి - తెనాలి

జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా ఏ.ఎస్.ఎన్. ఫార్మసీ కళాశాలలో రెడ్ క్రాస్ తెనాలి శాఖ, జాతీయ సేవ విభాగం, ఐపిఏఎస్ఎఫ్ చాప్టర్ సంయుక్తంగా కళాశాల ప్రాంగణంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ శిబిరంలో 35 యూనిట్ల రక్తాన్ని సేకరించి తెనాలి ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ విభాగానికి అందచేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అన్నాబత్తుని సత్యనారాయణ, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్ పర్సన్ ఎం. భానుమతి, ఐపీఎస్ఎస్ ఏఎస్ఎన్ చాప్టర్ మెంటర్ పి. భార్గవి, డాక్టర్ టి.లక్ష్మీదుర్గ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ టి.జ్యోతిబసు, కె.కల్యాణ్ చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

27న వెంకటపాలెం రానున్న ముఖ్యమంత్రి

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవ ప్రాకారానికి ఈ నెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యక్రమం ఏర్పాట్లను పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్‌తో కలిసి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం పక్కాగా, సజావుగా జరిగేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. బహిరంగ సభ వేదిక, బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షణలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. ఎస్పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బివి నాగ సాయి కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి జ్యోతి బసు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి కోమలి పద్మ, డి ఎస్ పి మురళి కృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం శ్రీనివాస రెడ్డి, టిటిడి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ శివ ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ టివి సత్యనారాయణ, కార్యనిర్వాహక ఇంజనీర్ సురేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీర్ నాగభూషణం, సత్యవతి, తహశీల్దార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న టిడిపి నాయలకుఉ

ఎల్‌వోసీ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు బాధితలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అద్దంకి మురళి, కృష్ణ,బండి సాంబిరెడ్డి, పోతా బత్తిన శ్రీనివాసరావు, షేక్ చాంద్ బాషా, తాడిబోయిన గోపి, చల్లా రంగయ్య, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

మల్లేశ్వరిని సేవలో మంత్రి సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ చంద్రబోస్ బుధవారం సందర్శించారు. ఆలయ సిబ్బంది అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, స్థానిక నాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు.

లైంగిక నేరాలపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి : 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించి చట్టంలోని వివిధ సెక్షన్లను, నిందితులకు పడే కఠిన శిక్షలను డైక్ సెంటర్ సైకాలజిస్ట్ టి నాగకోటేశ్వరరావు వివరించారు. బుధవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల మీద జరిగే లైంగిక నేరాలను నియంత్రించే చట్టం 2012 మరియు విధి విధానాలపై సంబంధిత విభాగాలు పోలీసు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్యశాఖ,విద్యా శాఖలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన సదస్సును డాక్టర్ పి శాంత కుమారి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీధర్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నికేతన్ వ్యవస్థాపకులు ప్రకాశరావు కన్నుమూత

ప్రజాశక్తి తెనాలి

డివి ప్రకాశరావు (ఫైల్ ఫోటో)

నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డివి ప్రకాశరావు (80) బుధవారం మృతి చెందారు. గత కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యానికి గురయ్యారు. పట్టణంలోని బిక్షపతి బజారులోని స్వగృహంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇరువురు కుమారులు విదేశాలలో స్థిరపడగా, మురళీకాంత్ దాసరి నెహ్రూ నికేతన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రకాశరావు ప్రభుత్వ ఉద్యోగానికి 1973లో రాజీనామా చేసి భార్య రంగలక్ష్మితో కలిసి బోస్ రోడ్డులో నెహ్రూ నికేతన్ ప్రారంభించారు. ప్రారంభం నుంచి అకుంఠిత దీక్షతో విద్యాసంస్థల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి, ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాల వరకు అప్గ్రేడ్ చేయడంలో ఆయన కృషి ఎంతో ఉంది. ఆయన మృతికి పాఠశాల ఉపాధ్యాయ బృందం తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

శతాబ్ద కాలంనాటి ప్రాచీన రావి చెట్టుకు పునర్జీవం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటడానికి, వాటిని సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇటీవల తుపాను ధాటికి కూలిపోయిన శతాధిక సంవత్సరాల రావి చెట్టును తిరిగి నాటి సంరక్షించడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం రావి చెట్టుని తిరిగి నాటే ప్రక్రియను కమిషనర్ పరిశీలించి, తగుఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఈ చెట్టు పడిపోయిందని, విలువైన చెట్టును రక్షించాలనే సంకల్పంతో, దానిని పునరుద్ధరించి మళ్లీ నాటి సంరక్షణ చర్యలు చేపట్టామన్నారు. హార్టికల్చర్ అధికారులు, విజ్ఞాన మందిరం సిబ్బందితో కలిసి రావి చెట్టును జాగ్రత్తగా తిరిగి నాటడం జరిగిందన్నారు. వందల ఏళ్ల నాటి చెట్టును పునరుద్ధరించడం ద్వారా ప్రకృతిని సంరక్షించాలనే నగరపాలక సంస్థ సంకల్పాన్ని ప్రజలకు తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్ పి.సమత, హార్టికల్చర్ ఏడి శాంతి, విజ్ఞాన మందిరం మేనేజర్ గాంధీ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరిగి పునరుద్ధరించిన రావిచెట్టు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, ఇతర జెవివి నాయకులు

23న తెనాలిలో చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు

జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఈనెల 23న తెనాలిలోని వివేకా స్కూల్లో నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం యుటిఎఫ్ కార్యాలయంలో చెకుముకి సంబరాలు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలస్థాయిలో 15వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని, జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి చెకుముకి సంబరాలు జరిగాయన్నారు. వివిధ మండలాల నుండి 60 టీములు జిల్లాస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలగచేయటానికి, సృజనాత్మకతను వెలికితీయటానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జి.వెంకటరావు, టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, టి.ఆర్.రమేష్, టి.ఆర్.చాందిని, ఎస్.ఎం.సుభాని, గురవయ్య, వివికె.సురేష్, డి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి పునాదులు : ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రధాన కూడళ్ల నుంచి మారుమూల ప్రాంతాల వరకు అభివృద్ధి పునాదులు వేస్తున్నామని తూర్పు శాసన సభ్యులు నసీర్ అహ్మద్ తెలిపారు. నగరంలోని శారదాకాలనీ, శ్రీనగర్ ప్రాంతాల్లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయకుండా 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. ఏ ప్రాంతానికి వెళ్లినా గత ప్రభుత్వపు నిర్లక్ష్యమే కనిపిస్తోందని మండిపడ్డారు. శివారు ప్రాంతాల వైపు గత పాలకులు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని, దీంతో రానున్న రోజుల్లో ఉద్యోగాల వెల్లువ రాబోతుందని స్పష్టం చేశారు. సీఐఐ సమ్మిట్ ద్వారా సీఆర్డీఏ పరిధిలో 46 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదిరాయని తద్వారా గుంటూరు ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడనున్నాయని వెల్లడించారు. డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా,కార్పొరేటర్ ముపవరపు భారతి, టిడిపి నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, మహంకాలి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, వంగర ఏడుకొండలు, పఠాన్ బాజీ, బొంతల సాయిబాబు, జీవనందన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపాడులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక నల్లపాడు వద్ద 25వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌లో సిసిఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పత్తి రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ పరిధిలో రెండు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మంచి నాణ్యత గల పత్తికి రూ. 8,110 కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు రూ.6 వేలు ఉండగా ప్రభుత్వం రూ.8110 కనీస మద్ధతు ఇస్తుందని ఆమె తెలిపారు. తేమ తక్కువగా తీసుకువస్తే కనీస మద్ధతు ఇస్తామని అధికారులు వివరించారు. కొనుగోలు తీరుపై అధికారులతో ఆమె చర్చించారు.

యాంటిబయాటిక్స్‌ను విపరీతంగా వాడొద్దు

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రదర్శనలో గుంటూరు వైద్య కళాశాల అధ్యాపకులు, ఫార్మకాలజీ మైక్రో బయాలజీ విభాగం సిబ్బంది, వైద్యులు ,ఫార్మకాలజీ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్, నర్సింగ్ సిబ్బంది, ఫార్మా డి విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలలో యాంటీబయోటిక్స్ వాడకం అనేది ఎక్కువైందని దాని ద్వారా వ్యాధులు నివారించే శక్తి సహజ వ్యాధి నిరోధక లక్షణాన్ని క్షీణింప చేస్తుందని డాక్టర్ రమణ తెలియజేశారు. ఈ మధ్యకాలంలో ఒకరి కోసం రాసిన యాంటీబయాటిక్స్ మరొకరికి చాలా తేలికగా వినియోగిస్తున్నారని అలా చేయడం వలన ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి రోగ నిరోధక శక్తి శరీరతత్వంలో ఉన్న వ్యత్యాసాన్ని బట్టి యాంటీబయోటిక్ పనితీరు ఉంటుందని డాక్టర్ సలహా లేకుండా ఒకరి యాంటీబయోటిక్ మరొకరికి ఇవ్వరాదని తెలిపారు. "వర్తమానాన్ని కాపాడుకుందాం.. భవిష్యత్తుని భద్రపరుద్దాం" అన్న నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజులు పాటు ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లోనూ ప్రజల్లోనూ వివిధ రూపాల్లో అందజేస్తామని మైక్రో బయాలజీ విభాగం, ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు తెలియజేశారు.

మూర్ఛవ్యాధిపై లలితా హాస్పిటల్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ మూర్ఛవ్యాధి దినం సందర్భంగా లలితా హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూర్ఛవ్యాధి రకాలు, కారణాలు, ప్రథమ చికిత్స, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ విజయ మాట్లాడుతూ సాధారణంగా మెదడులో ఉన్న నాడీకణాలు ఒకదానితో ఒకటి ఎలక్ట్రికల్ సిగ్నల్స్ ద్వారా సందేశాలు పంపుతాయని, ఈ ఎలక్ట్రికల్ సిగ్నల్స్ అకస్మాత్తుగా అసాధారణంగా ఎక్కువగానో, నియంత్రణ లేకుండా పెరిగినా మూర్ఛ వస్తుందన్నారు. మూర్ఛవ్యాధి రకాలు – జనరలైజ్డ్ సీజర్లు వలన చేతులు కాళ్ళు కొట్టుకోవటం, నురుగు రావటం, స్పృహ కోల్పవటం, నాలుక కొరుక్కోవటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఫోకల్ (పాక్షిక) సీజర్లు మెదడు ఒక భాగంలో ప్రారంభమయ్యే మూర్ఛ ఒక కాలు లేదా చేయి కొట్టుకోవటం గానీ, మూతి పక్కకి లాగటం వంటివి జరుగుతుందన్నారు. అబ్సెన్స్ సీజర్లు కాసేపు స్తబ్దుగా ఉండటం, కను రెప్పలు కొట్టుకోవటం, చప్పరించటం వంటివి ఉంటాయన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ వీరమ్మ మాట్లాడుతూ మూర్ఛవ్యాధి కారణాలు, పుట్టుక సమయంలో మెదడు గాయాలు / అభివృద్ధి లోపాలు, మెదడు ఇన్ఫెక్షన్లు, తల గాయాలు, పక్షవాతం, బ్రెయిన్ ట్యూమర్లు, వారసత్వ కారణాల వలన వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు మూర్ఛవ్యాధికి అనేక రకాల

మాట్లాడుతున్న డాక్టర్ విజయ

చికిత్సలు అందుబాటులో ఉన్నాయని.ఎంఆర్ఐ ఎపిలెప్సి ప్రోటోకాల్, ఇఇజి, కొన్ని జన్యు పరీక్షలు వంటివి చేసి అవసరమైన వారికి జబ్బు ఎందువల్ల వస్తుందో నిర్ధారించి, దానికి తగిన చికిత్సలు ఇవ్వవచ్చన్నారు. డాక్టర్ ఉషాకిరణ్ ప్రాథమిక చికిత్స గురించి వివరి ంచారు. మూర్ఛ వచ్చినపుడు చుట్టూ గుమికూడకుండా చూడాలని, రోగిని పక్కకు తిరిగి పడుకోబెట్టాలని, బిగువైన బట్టలు సడలించాలని, చుట్టుపక్కల ఉన్న పదునైన లేదా ప్రమాదకర వస్తువులు తొలగించాలని, వ్యక్తి నోటిలో ఎలాంటి వస్తువులూ పెట్టకూడదన్నారు. 5 నిమిషాలకుపైగా కొనసాగితే, వరుసగా సీజర్లు వస్తే లేదా స్పృహ రాకపోతే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అజ్మ, న్యూరో సైకి యాట్రిస్ట్ డాక్టర్ అజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహు మతులు అందచేశారు. సదస్సులో లలితా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ఆరు ఆర్వో ప్లాంట్లు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రముఖ వైద్యులు రాజా కరణం రూ.12 లక్షల విరాళంతో ఆరు ఆర్వో వాటర్ ప్లాంట్‌లు, కూలర్ సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి రోగులు, విద్యార్థులు సిబ్బంది అవసరార్థం ఆరు వేరు వేరు స్థలాల్లో బుధవారం ప్రారంభించారు. రాజా కరణం తన సతీమణి గుంటూరు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ నిర్మల జ్ఞాపకార్థం వీటిని ఏర్పాటు చేశారని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వి రమణ తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, ప్రముఖ వైద్యులైన డాక్టర్ పొదిలి ప్రసాద్, డాక్టర్ రంగారావు, డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ, నాట్కో కోఆర్డినేటర్ అశోక్ కుమార్ , డాక్టర్ రాధిక రాణి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన గాంధీపార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పార్క్‌లో స్కేటింగ్‌రింగ్, టాయ్‌ట్రైన్ వినియోగంలోకి తీసుకురావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ గాంధీపార్క్‌ని, స్తంభాలగరువు, తారకరామనగర్, సుగాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీపార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని, మొక్కల ట్రిమ్మింగ్, లాన్‌కటింగ్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. మొక్కలకు నీరు సక్రమంగా అందించాలన్నారు. పార్క్‌లో మరమత్తుకు గురైన స్కేటింగ్ రింగ్‌ని, టాయ్ ట్రైన్‌ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అలరించేలా చేపల అక్వేరియం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివద్ధి పనులను పరిశీలించారు. పర్యటనలో డిఈఈలు రమేష్‌బాబు, హనీఫ్, కార్పొరేటర్ పి.సమత, ఇంజినీరింగ్, అధికారులు పాల్గొన్నారు.

గాంధీ పార్క్‌లో పర్యటించిన కమిషనర్

నూరుశాతం తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో మైక్రో ప్యాకెట్‌ల వారీగా తడి, పొడిగానే వ్యర్థాల సేకరణ జరగాలని, గురువారం నుండి సచివాలయంలోని కార్యదర్శులందరూ ప్రజలకు అవగాహన కల్పించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్యాదికారులు, కార్యదర్శులకు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వార్డు సచివాలయాల వారీగా ప్రతి ఇంటి నుండి చెత్తను తడి, పొడిగా సేకరణ జరిగేలా కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. అలాగే హోం, క్లస్టర్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహించడంలో సచివాలయంలోని కార్య దర్శులందరూ భాధ్యత తీసుకోవాలన్నారు. డివిజన్ల వారీగా వచ్చే వ్యర్థాలను తరలించే ట్రాక్టర్లను వేయింగ్ మెషిన్ దగ్గర చెక్ చేయాలని, ఎందులోనైనా మెడి కల్ వ్యర్థాలు వస్తే సంబంధిత ఇన్స్పెక్టర్, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులు, బట్టలను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, స్థానిక వార్డ్ సచివాలయాల్లోని ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అందించాలని కోరారు. ఇక నుండి నగరంలో రోడ్ల మీద, ఫుట్ పాత్ ల పై అనధికార మాంస, చేపల విక్రయాలు నిషేధమని, ఎక్కడైనా విక్రయాలు చేస్తే ఇన్స్పెక్టర్‌దే భాధ్యత అని స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య పనులు సమగ్రంగా జరుగుట లేదని పలు పిర్యాదులు అందుతున్నాయన్నారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, శానిటరీ సూపర్వైజర్లు సోమశేఖర్, ఐజాక్, రాజేష్, ప్రసాద్, సాంబయ్య, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.